www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,25 జూలై 2024


## జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పి. ధాత్రిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన ఆమెకు ఇన్ ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి యం.ముక్కంటి, ఏలూరు,నూజివీడు రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎన్ఎస్ కె.ఖాజావలి,వై. భవానీశంకరి, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా అభివృద్ధి, సంక్షేమ పథకాలు, జిల్లాలో కొనసాగుతున్న కార్యక్రమాలు కొనసాగించుటకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డికు జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఏలూరు తహశీల్దారు మురార్జీ, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమ మంత్రి సంధ్యతో టిడిపి నేతల భేటీ



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యను బుధవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల ఎస్సీసెల్అధ్యక్షులుకొత్తపల్లి సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి ద్వారకాతిరుమల చిన్న వెంకన్న దుశాలును స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ క్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలే రైతులకు కష్టాలు

**- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల - నడుంలోతు నీళ్లల్లో దిగి వినూత్న నిరసన**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కాలువలను ఆధునికరించక పోవడం, తట్ట మట్టి కూడా తీయకపోవాడంతో వరద తీవ్రత పెరిగిందని పిసిసి అధ్యక్షురాలువైఎస్‌షర్మిల ఆరోపించారు. తాడేపల్లిగూడెంమండలం నందమూరు గ్రామంలోఆమె బుధవారం పర్యటన చేసారు. రైతులను నేరుగా కలుసుకొని వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తు నడుంలోతు నీళ్లల్లో దిగి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల అనుభవిస్తున్న కష్టాలకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని దశ ప్రభుత్వంపై తీవ్రంగా ఆరోపించారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో నిధులు ఇస్తుందని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కూడా నిధులు ఇవ్వాలని ఆమె ప్రధానంగా డిమాండ్ చేశారు. తన తండ్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిఇచ్చారని,52ప్రాజెక్టులనుజలయజ్ఞంపేరుతో ప్రారంభించారని, వాటిలో 42 ప్రాజెక్టులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తట్ట మట్టి కూడా ప్రాజెక్టులోతీయించలేదన్నారు. రైతులకు కనీసం ఇన్పుట్ సబ్సిడీకూడాఇవ్వలేదని దీంతో రైతులంతా విసిగివేసారి జగన్ ప్రభుత్వంపై ఓడించికక్ష తీర్చుకున్నారు అన్నారు. ప్రస్తుత పాలకులైన చంద్రబాబు నాయుడు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కూటమి ఎరుతో బిజెపితో జతకట్టిన చంద్రబాబు నాయుడు కేంద్రం నుంచి భారీగా నిధులు తీసుకురావాల్సిన బాధ్యత ఉందని ఆమె అన్నారు. జిల్లాలో 40వేల హెక్టార్లలో వరి పంటదెబ్బతినడంబాధాకరంగాఉందనిఆమె ఆవేదనవ్యక్తం చేశారు.కేంద్రప్రభుత్వంపూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతులనుఆదుకోవాలనిఆమె డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో పశ్చిమగోదవరి జిల్లా ఇన్చార్జి మార్నీడు బాబ్జి, జిల్లా ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

**- లక్ష్యసాధనలో వెనుకబడిన వైద్యాధికారులపై జిల్లా కలెక్టర్ అగ్రహం**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో వైద్యవృత్తికి ఉన్న గౌరవానికి మరింత వన్నె తెచ్చే విధంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. జిల్లాలో పారిశుధ్యం, వైద్యసేవలు, విద్య, తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తిని ప్రాణాపాయం నుండిరక్షించేది వైద్యుడిని ,అటువంటి వైద్యుడిని ప్రతీ ఒక్కరూ దేవుడిగా కొలుస్తారన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నిర్దేశించిన సమయం వరకు ప్రజలకు అందుబాటులోఉండాలన్నారు.నూరుశాతం పిల్లలకువాక్సినేషన్ పూర్తిచేయవలసిఉండగా, లక్ష్యసాధనలో వెనుకబడిన బంగినపల్లి తోట, రమణక్కపేట,ధర్మాజీగూడెం వైద్యాధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వరదలలో చిక్కుకున్న కుక్కునూరు, వేలేరు పాడులలోని ప్రజలకు వైద్య సిబ్బంది ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్నారని, జిల్లాలోని మిగిలిన వైద్య సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు.

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి -**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరచాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల స్థాయి మెరుగుపరచడంలో మండల విద్యా శాఖాధికారుల పాత్రప్రధానమైనదన్నారు.పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్ధుల విద్యా ప్రమాణాలస్థాయి పరిశీలించి, వెనుకబడిన విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా ప్రత్యేక పర్యవేక్షణతో ఎంఈఓలు ఉపాధ్యాయులను ప్రేరణచేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి పెరగడం పెద్ద కష్టం కాదన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.శర్మిష్ట, డీఈఓ అబ్రహం,జిల్లా పంచాయ తీఅధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ప్రభృతులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించాలి



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:**గ్రామంలో3నెలలుగా మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ఉప సర్పంచ్,గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో మూడు నెలలుగా డ్రైనేజీ ,వీధిలైట్లు, తాగునీరు సరఫరా సౌకర్యాలు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఉప సర్పంచ్ పి వెంకటేశ్వర రావు ,గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సమస్యలపై సర్పంచ్ పట్టించుకోవడంలేదని గ్రామంలో మురుగు ప్రబలి దుర్వాసనతో ముంచెత్తుతోందనిదోమలతోరోగాలబారిన పడుతున్నారని తక్షణంఅధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైరాజకుమార్, ఏపావని, కె.ప్రభావతి, సిహెచ్ శ్రీశివపార్వతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అంటే నమ్ముకున్న వారికి రక్షణ : ఎమ్మెల్యే పులపర్తి





**భీమవరం,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అంటే నమ్ముకున్న వారికి రక్షణ నిచ్చే పార్టీ కార్యకర్తలను కాపాడే పార్టీ అని భీమవరం నియోజకవర్గం ఎమ్మెల్యే,జనసేన పార్టీ రాష్ట్ర కోశాధికారి పులపర్తి రామాంజనేయులు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రమాదంలో గాయపడిన జనసేన కార్యకర్తలు మత్స్యపురికి చెందిన ఉప్పాల సత్యనారాయణ కు,తోలేరు నుంచి పంతం సాయి పరుశురాంకు ఇన్సూరెన్స్ 50 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూజనసేన పార్టీరాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కార్యకర్తను ఆదుకోవాలనే ఉద్దేశంతో సభ్యత్వంతో పాటు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించి వారిని ఆదుకోవడంలో ముందున్నారని తెలియజేశారు.

## ఉపాధి అవకాశాల కోసం ప్రణాళిక : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారిని ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని యువతకు ఉద్యోగ కల్పనపై స్కిల్ డెవలప్మెంట్ అధికారితో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వివరాలను క్రోడీకరించి ఆయా కంపెనీల అవసరాలకు అనుగుణంగా నియామకాలను చేపట్టేందుకు రానున్న 15 రోజుల్లో జాబ్ మేళాను నిర్వహించి నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎ.కృష్ణారెడ్డి,నేషనల్ కెరీర్ సర్వీసెస్ ఎంప్లాయిమెంట్ యూత్ ప్రొఫెషనల్ ఎం.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

**- గోదావరి పరివాహక ప్రాంత మండలాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫ్లడ్ ప్రత్యేక అధికారి మరియు ఈపీడీసీఎల్ విశాఖపట్నం జనరల్ మేనేజర్, ఈపీడీసీఎల్ భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో మావేశమై గోదావరి వరద, విద్యుత్ చర్యలుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నది వరద పోటు కారణంగా పరివాహక ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరాకుఅంతరాయంలేకుండాముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అవసరమైనమెటీరియల్,సిబ్బందినిసిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఈపీడీసీఎల్ జనరల్ మేనేజర్‌కు సూచించారు. అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, రాత్రిపూట ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, అవసరమైన అన్ని పాయింట్లులో సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈసమావేశంలోఫ్లడ్‌ప్రత్యేక అధికారి,ఈపీడీసీఎల్ విశాఖపట్నంజనరల్‌మేనేజర్‌పి.ఎస్.ఎస్.వీరామ్మూర్తి, ఈపీడీసీఎల్ భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జెసి ధాత్రిరెడ్డి

**- జెసికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన పి.ధాత్రిరెడ్డి బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏలూరు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసిపూలమొక్కను అందజేశారు. ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధుల్లో చేరిన ధాత్రి రెడ్డికి కలెక్టర్ శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. పాడేరు సబ్ కలెక్టర్ గా పనిచేస్తున్న ధాత్రి రెడ్డి ఏలూరు జిల్లాకి జాయింట్ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్ల బావి గ్రామానికి చెందిన ధాత్రి రెడ్డి 2019లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఐపీఎస్ శిక్షణ సమయంలో మళ్లీ సివిల్స్ రాసి జాతీయ స్థాయిలో 46వ ర్యాంక్ సాధించారు.

# అదనపు వర్జీనియా పొగాకు అమ్మటానికి అనుమతి

**- త్వరలో పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి**
**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



**న్యూఢిల్లీ/ఏలూరు, సూర్య బ్యూరో :** అదనంగా పండించిన పొగాకును అమ్ముకోవటానికి రైతులకు, అధీకృత వేలం ప్లాట్ ఫారాలపై కొనుగోలు చేయటానికి వ్యాపారస్థులకు అనుమతినిస్తూ కేంద్ర ప్రభుత్వ సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ సునీల్ బర్త్వల్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఇది రైతుల విజయం అంటూ సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ సునీల్ బర్త్వల్ కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

అంతకు ముందు పొగాకు రైతుల సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి ఈ నెల 3వ తేదీన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకెళ్ళారు. రైతులకు మేలు చేసే జీవో విడుదల కావడం పట్ల ఎంపీ హర్షం వ్యక్తం చేసారు. ఈ నెల 10వ తేదీన దేవరపల్లిలో జరిగిన పొగాకు రైతుల అవార్డుల వేడుకలో ముఖ్యఅతిధిగా హాజరైన ఎంపీ దృష్టికి పొగాకు రైతులు మిచాంగ్ తుఫాన్ వల్ల పంట కోల్పోయి తీరిగి ప్రభుత్వం అనుమతించిన దాని కంటే ఎక్కువ విస్తీర్ణంలో పొగాకు పండించామని తెలిపారు.అదనంగా పండించిన పంటకు ఫెనాల్టీ లేకుండా కొనుగోలు చేయాలని ఎంపీని రైతులు కోరారు. వెంటనే స్పందించిన పుట్టా మహేష్ కుమార్ సంబంధిత మంత్రి పీయుష్ గోయల్ దృష్టికి తీసుకువెళ్ళి ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అధీకృత ప్లాట్ ఫారాలపై పొగాకు అమ్ముకోవటానికి అనుమతులు కోరిన వెంటనే స్పందించి కేంద్ర జిఓ విడుదల చేసారు అని ఎంపీ తెలియజేసారు. ఒక లైసెన్స్ ఉన్న రైతు 35 క్వింటాల్ పొగాకు పండించుకునే సామర్థ్యాన్ని కూడా 40 క్వింటలకు పెంచారు అని తెలియజేసారు. త్వరలోనే పామాయిల్ రైతుల సమస్యలు కూడ పరిష్కరిస్తామన్నారు.

# విద్యార్థులకు విద్య,క్రీడా సామాగ్రి అందజేత



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరంలో హీరో నిఖిల్ ఆర్ హెచ్ ఆర్ న్యూ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో రక్షా దళ్ సేవ సంస్థ అధ్యక్షులు మంగదొడ్డి మహేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్య,క్రీడ సామాగ్రిని అందజేసే కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో నిఖిల్ విద్యార్థులతోకొంచెం సేపు ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రక్షా దళ్ సేవా సంస్థ ద్వారా తన స్నేహితుడు మహేంద్ర చేస్తున్న కార్యక్రమాలు అభినందనీ యమని అదే విధంగా గవర్నమెంట్ పాఠశాలలు ఉన్నతికి అందరూ కృషి చేయాలని అన్నారు. తాను కార్తికేయ 3,ఇండియా హౌస్ చిత్రాలతో ప్రేక్షకులు ముందుకు రానున్నట్లు తెలిపారు.

## వాహనాల తనిఖీ : 30 స్టేషన్‌కు తరలింపు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:**జంగారెడ్డిగూడెంలో పోలీసుల వాహనాల తనిఖీ చేశారు.అధిక శాతం మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు. సుమారు 30 వాహనాలను స్టేషన్ కి తరలించివారు తల్లిదండ్రులకి కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు. మైనర్లు వాహనాలు నడిపితే వాహనం ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం.ఎవరైనా ఉచిత ఇసుక విధానం ముసుగులో అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు..డీఎస్పీ రవి చంద్ర.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లు , సందేశాలు,ఏ.పీ. కే ఫైల్స్ లని డౌన్లోడ్ చేసుకోవద్దు.ఆన్లైన్ మోసాల బారిన పడితే 1930కి కాల్ చేయండి పట్టణంలో గంజాయి విక్రయాల పై నిరంతర నిఘా కొనసాగుతుంది.ఎక్కడైనా అసాంఘిక కార్యకలా పాలకి పాల్పడితే స్థానిక పోలీసు స్టేషన్లో సమాచారం అంది ంచండి.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి.

## అరాచక పాలన చేసిన జగన్‌కు రాజకీయంగా సమాధి

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**పెదవేగి,మేజర్ న్యూస్:** అధికార మదంతో రాష్ట్రంలో గడిచిన 5 ఏళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తూ అరాచక పాలన చేసిన జగన్‌కు రాష్ట్ర ప్రజలు రాజకీయంగా సమాధి కట్టారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో పలువురు నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత 5ఏళ్ల జగన్ పాలనలో వారి అక్రమాలు ప్రశ్నించినందుకు స్థానిక వైసిపి నాయకులు తమపై వేధింపులకు గురిచేసి ఇబ్బందులు పెట్టారని పలువురు గ్రామస్తులు వాపోయారు. వైసిపి నాయకుల వల్ల అన్యాయంగా ఇబ్బందులు పడిన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, లావేటి శ్రీనివాస్, మాగంటి నారాయణ్ ప్రసాద్(మిల్లు బాబు), నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## జేవియర్ హైస్కూల్‌లో ఘర్షణ : ఆసుపత్రిలో బాలుడికి చికిత్స



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక జేవియర్ హైస్కూల్‌లో చదువుతున్న ఇద్దరి విద్యార్థుల మధ్య హాస్టల్లో జరిగిన ఘర్షణ నేపథ్యంలో బుధవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో7వ తరగతి చదువుతున్న తన తోటి మిత్రుడిని పెట్రోల్ పోసి నిప్పు అంటించినట్టు సమాచారం. 3వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఉదయం నుండి బాధితుల తల్లిదండ్రులు పడిగాపులు కాశారు.సెంట్ జేవియర్‌కు సంబంధిం చిన హాస్పటల్లో విద్యార్థికి వైద్యం అందిస్తున్న సిబ్బంది.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
గురువారం,
25 జూలై 2024


# పొలాల్లో వర్షపు నీటిని సత్వరమే బయటకు తరలించాలి



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ముంపు బారిన పడిన వరిపొలాల్లో, నారుమళ్ళల్లో వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. మండలంలోని అల్లూరు, కోర్రగుంటపాలెం, బొమ్మినంపాడు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏడిఏ వెంకటమణి రైతులకు పలు సూచనలు చేశారు విత్తిన 7 నుండి 30 రోజులలోపు నారు 5 రోజుల కన్నా ఎక్కువ నీట మునిగిన నారు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణం నీటిని బయటకు తీసి 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియా, 1 కిలో పొటాష్ వేసుకోవాలన్నారు.ఒక గ్రాము కార్బెన్డిజియ్ లేదా 2 గ్రాములు కార్బెన్డిజియ్‌తో మాంకోజెబ్ పిచికారి చేయాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి వేణుమాధవ్, విఎఎలు, దావు నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహులు అయ్యంకి సరస్మరణీయులు



ముదినేపల్లి,మేజర్ న్యూస్ : ముదినేపల్లి గ్రేడ్-3 శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిరస్మరణీయులని గ్రంథాలయ అధికారిని ఎం శ్రీదేవి పేర్కొన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో పరసా అంకిత, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు : డిఎస్పి



**పోలవరం,మేజర్‌న్యూస్:** ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి ఎం సురేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పోలవరం మండల కేంద్రంలో స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అమలు చేయనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో కుక్కునూరులో వింజనం ఇబ్రహీంపేటలో ఇసుక ర్యాంపులు ఏర్పాటు జరగనున్నట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఎస్పీ కమిటీ సభ్యులుగా ఇసుక ర్యాంపుల ఏర్పాటు జరుగుతు ఒదన్నారు. ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అక్రమ రవాణాకు పాల్పడేది ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత యాప్‌లను క్లిక్ చేయరాదని, అపరిచిత కాల్స్కు స్పందించరాదని బ్యాంకు ఖాతా వివరాలు అపరిచిత కాల్స్ కు వెల్లడించరాదని హెచ్చరించారు బ్యాంకు ఖాతాల వివరాలు తెలిపిన పక్షంలో అరగంటలోపు 1930 కాల్ సెంటర్‌కి ఫిర్యాదు చేసి సంబంధిత బ్యాంకుకు ఫిర్యాదు చేస్తే ఎకౌంట్లు బ్లాక్ చేయడం జరుగుతుందని తద్వారా సొమ్ములు కోల్పోయే అవకాశాలు ఉండవని సూచించారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో దరఖాస్తుల ఆహ్వానం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దమైనవాని లంక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు అడ్మిషన్లు ప్రారంభం అయినవని,ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు ఎం.వసంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌చే నిర్మించబడిన డిజిటల్ కమ్యూనిటీ భవనం యందు ఏర్పాటు చేసిన స్కిల్ కాలేజీలో వివిధ కోర్సులకు సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని సెంటర్ ఇంచార్జ్ ఎన్ఎసి ఎడిఎం వసంతరావు తెలిపారు.

ప్రస్తుతం 3 కోర్సులకు సంబంధించి అడ్మిషన్లు జరుగుచున్నవన్నారు. ఫోర్ మెన్,ఎలక్ట్రిషన్, 4 నెలల కోర్సుకు ఐటిఐ చదివినవారు అర్హులని,ఈ రెండు కోర్సులకు పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సోలార్ పేనల్ ఇన్స్టాలేషన్ టెక్నీషన్ 3 నెలలు వ్యవది కోర్సుకు 10వ తరగతి చదినవారు, అప్లికేషన్ డెవలపర్ - వెబ్ అండ్ మొబైల్స్- 3 నెలలు వ్యవధి కోర్సుకు ఏదైన డిగ్రీ చదివిన స్త్రీ,పురుషులు అర్హులని ఆయన తెలిపారు.

ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకునే వారి వయస్సు 18 నుండి 35 సంవత్సరములు మధ్య ఉండి, నిరుద్యోగ యువతి,యువకులు అయి ఉండాలన్నారు. ఈ కోర్సుల నందు చేరే అభ్యర్థులకు శిక్షణతో పాటు వసతిని ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 91105 77979,79814 08883, 95731 74095, నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు స్వాగతం పలికిన పార్టీ నాయకులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి తాడేపల్లిగూడెం నియోజ కవర్గంలో భారీ వర్షాలకు ముంపు గురైన పొలాలను ఇండ్లను పరిశీలించడానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వద్ద స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. వారితోపాటు తాడేపల్లిగూడెం పర్యటనకు బయలుదేరారు,ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏలేజా, కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నోబెల్ ,నూజివీడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరీ కృష్ణ ,పిసిసి ఉపాధ్యక్షులు గౌత సత్యేంద్ర బాబు జంగారెడ్డిగూడెం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పైదా పోతురాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ బండి భాస్కరరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

**- 5 లారీలు,4 ట్రాక్టర్లు స్వాధీనం**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్‌శివ కిషోర్ జిల్లాలో అక్రమ ఇసకాసురులపై మంగళవారం ఒక్క రోజునే ఆకస్మిక తనిఖీలను నిర్వహించి 5 లారీలు 4 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని వారిపై వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లుగా వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాదారుల పై జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వాహన తనిఖీలను చేయుట కొరకు పోలీస్ సిబ్బంది స్పెషల్ టీంలను ఏర్పాటు చేసినట్లు,టాస్క్ ఫోర్సు టీంలను ఏర్పాటు చేసినట్లు,లక్కవరం పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేసి 4 ముద్దాయి లను అరెస్టు చేసి 40 టన్నుల ఇసుక దాని ఖరీదు రూ.16వేల800లు లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 40 టన్నుల వేసుకుని స్వాధీనం చేసుకున్నట్లు దాని ఖరీదు రూ.6వేలు కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదు చేసి 3 లారీలు ఒక జె.సీ.బి సి స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 60 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు దాని ఖరీదు 12వేల 600 పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి వ్యర్థాలను రవాణా చేస్తున్న నాలుగు లారీలను స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి కోడి వ్యర్థాలను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

ప్రజలు ఇసుక అక్రమ రవాణా గురించి సమాచారమును డయల్ 112కు గాని పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8332959175గాని లేదా వాట్సాప్ నెంబర్ 9550351100 మెసేజ్ రూపంలో సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు.

## నూతన జెసిని కలిసిన ఉద్యోగ సంఘం నేతలు



ఏలూరు,మేజర్‌న్యూస్: కలెక్టరేట్‌లో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించిన పి.ధాత్రిరెడ్డిని కల్సి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాఎన్‌జిఓసంఘం అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్.కార్యదర్శి నెరుసు రామారావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా. ఏలూరు తాలూకా ఎన్జీజీవోస్ అసోసియేషన్ నాయకులు కె.సత్యనారాయణ.నోరి శ్రీనివాస్.. పూడి శ్రీనివాస్..నరేంద్ర..నారాయణ నాయుడు. బైగ్.. గంగాధర్. మహిళా విభాగంసభ్యులుసునీత..సత్యభారతి..సత్య శ్రీ..తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు సహకారాన్ని అందించాలని కోరారు.

# టీచ్ టూల్ ట్రైనింగ్‌ను అకస్మిక తనిఖీ

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**బి.ఆర్.ఎం.వి.మున్సిపల్ హైస్కూల్లో జరుగుతున్న టీచ్ టూల్ ట్రైనింగ్‌ను కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి అకస్మిక సందర్శన చేశారు. ముందుగా ట్రైనింగ్‌లో హాజరైన ఉపాధ్యాయుల సంఖ్యను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రైనింగ్‌ను విజయవంతంగా జరుగుతున్న తీరును డీఈవో జి.నాగమణి కోర్స్ డైరెక్టర్ అయిన మండల విద్యాశాఖ అధికారి 1గుమ్మల్లవీరస్వామిని,మాస్టర్‌ట్రైనర్స్.ట్రైనీస్‌ను అభినందించారు.ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ రోజురోజుకుతగ్గిపోతుందని ఆవేదన చెందారు. ఉపాధ్యాయులు ఫిబ్రవరి, మార్చి నెలలో వార్డులోకి వెళ్లి ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేసి తద్వారా పాఠశాలలో విద్యార్థుల రోల్ పెంచవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు.ట్రైనింగ్‌సెంటర్లోప్రతిభ కనబరిచిన టీచర్లకు ఆర్జెడి జి.నాగమణి బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మండల విద్యాశాఖఅధికారికృష్ణంరాజు.కెఎస్ఎన్‌మూర్తి.నగేష్.వి లక్ష్మీనారాయణ.



దొర్క. నరసింహరాజు.పాఠశాలప్రధానోపాధ్యాయిని ఝాన్సీ లక్ష్మీబాయి. ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు, వృద్ధులను, పెద్దలను గౌరవించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** క్రీస్తు ప్రభువుకు అమ్మమ్మ సెయింట్ ఆన్ ఒక ఆదర్శవంతమైన తల్లిగా మరియమ్మని విద్యావంతురాలిగా తీర్చిదిద్దారని, ఆమె పేరుతో నడపబడుతున్న సెయింట్ ఆన్ మటకన్యల విద్యాసంస్థలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి అన్నారు. అలాగే సెయింట్ ఆన్స్ ఫీస్ట్ డే ను గ్రాండ్ పేరెంట్స్ డేగాకూడాజరుపుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులు, వృద్ధులను,పెద్దలను గౌరవించే సంస్కృతిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కళాశాలలో సహాయక సిబ్బంది గా సుమారు 40 సంవత్సరాలు లైబ్రరీ, వివిధ ల్యాబ్‌లలో ల్యాబ్ అసిస్టెంట్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన కుమారి హెప్సీబా ,30 సంవత్సరాలు పరీక్షల విభాగంలోనూ, ల్యాబ్ అసిస్టెంట్ గా పని చేసి పదవీ విరమణ చేసినటి.అరుణ కుమారిని కళాశాల యాజమాన్యం అధ్యాపక సిబ్బంది,విద్యార్థినులుసత్కరించివారి సేవలను కొనియాడారు. డాక్టర్ సిస్టర్ మెర్సీ ఆధ్వర్యంలో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి



డాక్టర్ ఏ నిర్మల జ్యోత్స్న,అధ్యాపకులు డాక్టర్ కె శ్రీలత,ఎం.సరస్వతి ,బి దీప్తి,పి అనూష ,ఎస్ మాధురి రోజ్,షాహిలానిషాదులు నిర్వహించారు. నిర్వాహకులను వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ క్రిస్టియ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సిస్టర్ సుశీల,అధ్యాపకులు అభినందించారు.

# అంకిత భావంతో పనిచేసిన వ్యక్తి ఎంపిడిఓ రమణారావు

**- ఆర్డిఓ అంబరీష్**



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంవి రమణారావు నర్సాపురంలో తక్కువ కాలం పని చేసినప్పటికీ ఉద్యోగం పట్ల అంకితభావంతో,దీక్షతో అందరి మన్ననలు పొందారని ఆర్డీవో అచ్యుతఅంబరీష్‌అన్నారు.జనవరి24న ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టి తనదైనశైలిలో కింది స్థాయి ఉద్యోగులకు గౌరవమిచ్చి పనిచేసిన రమణారావు మృతిచెందటం తీరని లోటని ఆయన అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సంతాపం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభకుఎంపీపీ మైలబత్తుల సోనీ అధ్యక్షత వహించి మాట్లాడారు.

జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఇన్చార్జ్ ఎంపీడీవో వీరభద్ర రావు,పంచాయతీలు విస్తరణ అధికారి ఆంజనేయ శర్మ, సీతారాంపురం సర్పంచ్ వెంకట్, వాసు, సురేష్, శ్రీరామ్, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో చిత్రపటానిక ి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తూర్పుమెట్ట గ్రామంలో వరద బాధితులకు ఆర్డిఓ పరామర్శ

**వేలేరుపాడు,మేజర్ న్యూస్:** వేలేరుపాడు మండలం తూర్పుమెట్ట గ్రామాన్ని బుధవారం జంగారెడ్డిగూడెం ఆర్డివో కె.అద్దయ్య సందర్శి ంచారు. బాధితులను వారికి అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన భద్రాచలం వద్ద 48 అడుగుల నీరు చేరగా తూర్పుమెట్ట గ్రామానికి వెళ్ళు మార్గము నీట మునగడంతో సహాయ పునరావాస చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.





తూర్పుమెట్ట గ్రామానికి రోడ్డు మార్గం లేకపోవుట వలన బోటునుకూడా ఏర్పాటు చేశారన్నారు. వైద్య ఆరోగ్య శాఖచే వైద్య శిబిరాన్నికూడా ఏర్పాటు చేయడమైనదన్నారు. వరదలకు ముందే బియ్యం, కందిపప్పు ముందుగానే నిల్వచేయడం జరిగిందన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది గ్రామానికి సరిపడావాటర్ ప్యాకెట్లు ముందుగానే అందజేశారన్నారు .గ్రామములోవాస్తవంగానివసిస్తున్న70 కుటుంబాలకు కూరగాయలు, నిత్యావసర వస్తువులు, కొవ్వొత్తులు,బిస్కట్లు, మస్కిటో కాయిల్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్నీ ఇళ్లకుపై కప్పులకుఏర్పాటుకు టార్పాలిన్లు పంపిణీ చేశామన్నారు. ఆర్డివో వెంట వేలేరుపాడు తహశీల్దారు జి.చిన్నారావు,ఇతర శాఖల సిబ్బంది ఉన్నారు.

# పొన్నపల్లి ఏటిగట్టును పరిశీలించిన జనసేన నాయకుడు సునీల్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని పొన్నపల్లి ఏటిగట్టు, గంట్లమ్మ తాడి రేవు,స్మశాన వాటికను జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మిడి సునీల్ నాయకర్ బుధవారం పరిశీలించారు. గోదావరి వరద ఉధృతిగా ఉన్న నేపథ్యంలో పొన్నపల్లి ప్రాంతంలో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు ఇంజన్లు ద్వారా తోడే విధంగా ఎమ్మెల్యే నాయకర్ చర్యలు తీసుకున్నారని, మత్స్యకారులు ఆందోళన చెందవద్దని సునీల్ అన్నారు. ప్రమాదంగా ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. చనిపోయిన వారి మృతదేహాలు అత్యక్రియలకు వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్నామని, వరద తాకిడికి వలలు కొట్టుకునిపోయాయని, స్మశాన వాటిక వరకు ఏటిగట్టు గ్రోయిన్స్ వేయించాలని, రోడ్డు నిర్మించాలని మత్స్యకారులు, స్థానిక ప్రజలు కోరారు. సమస్యలను ఎమ్మెల్యే నాయకర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని సునీల్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ తిరుమాని శశిదేవి, సందక సురేష్, నాయకులుఅంబటి అరుణ, తిరుమాని స్వామి,పొన్నమండ యుగంధర్, కొప్పాడ కనకరాజు, తిరుమాని శ్రీను, పొన్నాల పెద్దిరాజు, బర్రె జగదీష్, కోలా సితారాముడు, మోకా గణేష్ తదితరులు ఉన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు

**- ఉమ్మడి ప.గో.జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రవికుమార్**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదులో ఓటర్లు అధిక సంఖ్యలో నమోదు అవుతున్నారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ వెల్లడించారు. బుధవారం ఆయన ప్రకటనలో పేర్కొంటూ జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే రెండు జిల్లాల వ్యాప్తంగా అధిక సంఖ్యలోయువకులు,పెద్దవారు మహిళలు పెద్ద ఎత్తున సభ్యత నమోదు చేయించుకుంటున్నారని అన్నారు. తమ పార్టీ అధ్యక్షులు పైన నమ్మకంతో క్రియాశీలక సభ్యత్వాలు భారీగా నమోదు అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వరద బాధితులకు ఆహారాన్ని అందించిన పాత్రికేయులు




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులకు ప్రజా ప్రెస్ క్లబ్ జీలుగుమిల్లి యూనియ సభ్యులు భోజనం వితరణగా అందించారు. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మేడిపల్లి,అల్లూరినగర్ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెదవాగు ప్రాజెక్టుతెగి వరద ప్రవాహానికి ఇళ్లు, పంటలు,పాడి పశువులతో పాటు సర్వస్వం కోల్పోయిన బాధితులకు జీలుగుమిల్లి ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు,ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.వారికి తమవంతు సాయంగా జీలుగుమిల్లి ప్రజాప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు పాలడుగుల రామకృష్ణ,అధ్యక్షులు కొప్పుల సాయి ఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిట్టిబొమ్మ శ్రీను,ఉపాధ్యక్షులు చాపల లక్ష్మణ్,కార్యదర్శి సిరిశెట్టి రాఘవులు,డి.లోకేష్,కడిమి సాయి,బట్టు సందీప్,కూరకుల సత్యనారాయణ,కె.రామాంజనేయులు,జాలా వంశీ,ఎం.జయంత్, ఉస్సే సునీల్, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారు, రైస్ మిల్లును తనఖీ చేసిన నూతన జెసి

**- నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రణలో ఉంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అధికారులను ఆదేశించారు.స్థానికపత్తేబాదరైతు బజారు,ఏలూరు2వ టౌన్ తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు.బహిరంగ మార్కెట్ కంటే బియ్యం,కందిపప్పు,పంచదార వంటి నిత్యావసరమ సరుకులు రైతు బజారులో తక్కువ ధరలకు అందించాలన్నారు.రైతు బజారుల్లో చౌక ధరలతో ప్రజలకు అందుబాటులో ఇచ్చుటకు జిల్లాస్థాయి యంత్రాంగం పనిచేస్తుందని, ఈ అవకాశమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరా అధికారికి,సిబ్బందికి సూచనలు జారీ చేశారు. తదుపరి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీలలో (సి.యం.ఆర్) జరిగే విధానంపై వారి కార్యాలయములో సమీక్షా నిర్వహించిన పిదప, దెందులూరు మండలంలోని శ్రీ వెంకటసాయి రైస్ ట్రేడర్స్ తనిఖీ చేసి, రైతు భరోసా కేంద్రముల నుండి తీసుకొన్న ప్రభుత్వ ధాన్యమును, సక్రమముగా మిల్లింగ్ చేసి, నిర్ణిత కాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సివిల్ సప్లయిస్ వారికి ఇచ్చే విధానం చర్చించారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజు భార్గవి,జిల్లా పౌరసరఫరాఅధికారి ఆర్.యస్.యస్. సత్యనారాయణ రాజు, ఇతర సిబ్బందికి తగు సూచనలు చేసి త్వరితగతిన మిల్లింగ్ చేసి సి.యం.ఆర్. డెలివరీ ఇవ్వవలసినదిగా సదరు మిల్లర్లను ఆదేశించారు.